నినాదం

నిష్పక్షపాత దినపత్రిక



2

ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

ఆదిలాబాద్,మార్చి23(నినాదం న్యూస్): ఎండల తీవ్రత పెరుగుతుండటంతో... ఉత్తర తెలంగాణ ప్రాంత వాసులు ఎండలకు భయపడుతున్నారు. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇటీవల పలు ప్రాంతాల్లో వడగళ్ల వానలతో కొంత ఉపశమనం దక్కింది.

2

తిరుమలలో నేడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుమల,మార్చి24(నినాదం న్యూస్): తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళ వారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహి స్తారు. పర్వదినాలు, ఉత్సవలకు ముందు వచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆన వాయి తీగా వస్తోంది. ఈ క్రమంలో ఉగాదికి ముందు మంగళవారం నాడు ఆలయశుద్ధ ఇచేపడతా రు. సుగంధ ద్రవ్యాలతో స్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తారు.

2

పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

హైదరాబాద్,మార్చి24(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. సకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు అధికారులు పకడ్బం దీగా చర్యలు తీసుకున్నప్పటికీ ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై దర్యాప్తు చేపట్టారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

-"యూఎస్ - ఇండియానా" రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, మార్చి 24 నినాదం న్యూస్: తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలను వివరించి... ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా యూఎస్ - ఇండియానాకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో "ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్" డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... తెలంగాణలో పారిశ్రామికా భివృద్ధికి ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలు, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సహాకాలను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ లక్ష్య సాధనలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణలో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలతో చేసుకున్న ఒప్పందాల గురించి తెలిపారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు హబ్ గా మారుతున్న తెలంగాణ వైపు యావత్తు ప్రపంచం చూస్తుందన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అనేక ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయన్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి... నాణ్యమైన మానవ వనరులను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించామన్నారు. నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రస్తుత మార్కెట్ అవసరాలకు కోర్సులను అందిస్తున్నామన్నారు. ఐటీ రంగంలోనే కాకుండా బయోటెక్, ఫార్మా తదితర రంగాల్లోనూ తెలంగాణ గ్లోబల్ మార్కెట్ లో అత్యుత్తమ స్థానం లో ఉందన్నారు. ఎలీ లిల్లీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను ప్రారంభించిందన్నారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవ విజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ రాష్ట్రంలో పర్యటించాలని మంత్రి శ్రీధర్ బాబును డియెగో మోరాలెస్ ఆహ్వా నించారు. ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ సతీమణి సిడోనియా నికోల్, సోజోస్ క్యాపిటల్ సీఈఓ ఫాబియో పెరేజ్ పెరేయ్రా, ఇండియానా- ఇండియా బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజు చింతల, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించలేని

ప్రభుత్వాలు ఎందుకు

-ఎంఎంటీఎస్ ఘటన అత్యంత బాధాకరం : హరీశ్‌రావు



హైదరాబాద్, మార్చి 24(నినాదం న్యూస్): మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరగటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఎంఎంటీస్ రైలు యువతిపై అత్యాచారయత్నం జరగటం, యువతి రైలు నుంచి దూకడం అత్యంత విచారించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు? అని ప్రశ్నించారు. ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటన్నారు. గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29 శాతం పెరుగుదలతో 2945 కేసులు నమోదైనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని గుర్తుచేశారు. అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు భద్రత -మిగతా 2లో..

వడగళ్ల రైతులను ఆదుకోవాలి

-నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి
-మక్క కంకులు, మామిడి పిందెలతో బిజెపి ఆందోళన



హైదరాబాద్,మార్చి24(నినాదం న్యూస్): అసెంబ్లీకి బిజెపి సభ్యులు మక్క జొన్న కంకులతో ర్యాలీగా వచ్చారు. రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాలవర్షాలతో నష్టపోయని రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు భారీగా పంట నష్టం వాటిల్లిందని, రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వడగండ్లు ,ఈదురు గాలుల కారణంగా వరి, మామిడి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాల, వడగండ్ల కారణంగా కరీంనగర్, నిజామాబాద్ నష్టం వాట్టిందని ఆరోపించారు. అయితే వరి, మక్క కంకులతో రావడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బిజెపి సభ్యులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ముఖ్యంగా వరి, మక్కజొన్న పంటలు నేలకొరిగాయి. పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. ఇటీవల కురిసిన వడగండ్ల వానతో పంటలు దెబ్బ తిన్నాయి. వారం, పది రోజుల్లో కోతకొచ్చే పైర్లు నేలవాలాయి. మక్కజొన్నతో పాటు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. సాగునీటి కష్టాలను అధిగమించి పంటలను కాపాడుకున్న రైతులను అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బ కొట్టాయి. చేతికొచ్చిన పంట ఎటూ కాకుండా పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు...వడగండ్లు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరిత్యం రైతన్నలకు గుండెకోతను మిగిల్చింది. గత రెండు రోజులుగా ఈదురుగాలులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలకు అనేక జిల్లాల్లో విపరీతంగా పంట నష్టం వాటిల్లింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈదురుగాలులకు విద్యుత్ లైన్లు నేతలకొరిగాయి. మరికొద్ది రోజుల్లో కోతలకు వచ్చే వరిపంట దెబ్బతింది. మామిడి పిందెలు,కాయలు నేలరాలాయి. మొక్కజొన్న, కర్బూజ పంటలకు నష్టం వాటిల్లినట్లు- తెలిపారు. జిల్లాల్లో పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న రైతులకు అకాల వర్షాలకు కనీటివర్యంతం అవుతున్నారు. జరిగిన పంటనష్టాన్ని అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ యంత్రంగం రంగంలోకి దిగింది. ప్రధానంగా మామిడి, వరి, మొక్కజొన్నకు నష్టం వాటిల్లినట్లుగా గుర్తించారు.

వడగళ్లతో ఉత్తర తెలంగాణ అతలాకుతలం

నిజామాబాద్: వడగళ్లతో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లా ల్లో భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పలుచోట్ల -మిగతా 2లో..

యువత నిర్దిష్టమైన లక్ష్యంతో

ముందుకు సాగాలి

హైదరాబాద్ (నినాదం న్యూస్): :విద్యార్థులు,యువత ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, పట్టుదల,దీక్షాదక్షలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉద్బోధించారు.ది తెలంగాణ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ (రూరల్-టీటీడీసీఏ)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మాజీ ఛైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎంపీ రవిచంద్ర ప్రారంభించారు.తెలంగాణ జిల్లాలకు చెందిన గ్రామీణ-అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమీ(ఏయూసీఏ)జట్లకు మధ్య జరిగే ఈ పోటీల ప్రారంభోత్సవానికి ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శంషాబాద్ విమానాశ్రయానికి చేరువలో తొండుపల్లి వద్ద ఎంపీస్ క్రికెట్ మైదానంలో సోమవారం నుంచి ఈనెల 31వతేదీ వరకు జరిగే ఈ టోర్నమెంటులో అండర్ -17 జట్లు పాల్గొంటున్నాయి.ఎంపీ రవిచంద్ర టాస్ వేసి, బ్యాటింగ్ చేసి ఈ పోటీలను ప్రారంభించి క్రికెటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ,ఈ ఆటకు మన దేశంలో రోజురోజుకు మరింత ఆదరణ పెరుగుతున్నదన్నారు.ఇటీవల దుబాయ్ లో జరిగిన వరల్డ్ క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలను సుమారు 100 కోట్ల మందికిపైగా టీవీలకు అతుక్కుపోయి చూశారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని,ఇందులో కూడా మంచి భవిష్యత్తు ఉందన్నారు. తాను చదువుకునే రోజుల్లో క్రికెట్, వాలీబాల్ ఆడేవాడినని,ఆటల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చని, ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని చెప్పారు.క్రికెట్ దిగ్గజాలైన కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలను ఆదర్శంగా తీసుకుని అకుంఠిత దీక్షతో గొప్ప క్రీడాకారులుగా ఎదిగాల్సిందిగా ఎంపీ వద్దిరాజు క్రికెటర్లను ఆశీర్వదించారు.

ఎలక్ట్రిక్ వాహనాలకు

భారీగా ప్రోత్సాహకాలు

విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటుపై దృష్టి

న్యూఢిల్లీ,మార్చి24(నినాదం న్యూస్): ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలను గణనీయంగా తగ్గిస్తున్నాయి. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగ గనుంది. కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, -మిగతా 2లో..

హైదరాబాద్‌లో నగరంలో

వరుస హత్యలు కలకలం

హైదరాబాద్, మార్చి 24(నినాదం న్యూస్): : రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నగరంలో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఆదివారం ఓ వ్యక్తిని పాత కక్షల నేపథ్యంతో దారుణంగా నరికి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే సోమవారం ఉదయం పట్టపగలు మరో దారుణం చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగా ఓ లాయర్ దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే.. చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో సోమవారం ఉదయం ఓ లాయర్ దారణహత్యకు గురయ్యాడు. అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయెల్‌ను దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. తీవ్రగాయాల పాలైన అతడిని వెంటనే అపోలో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ లాయర్ ఇజ్రాయెల్ మృతి చెందాడు. అసలేం జరిగిందంటే.. అడ్వకేట్ ఇజ్రాయెల్ ఇంట్లో ఓ మహిళ కిరాయికి ఉంటున్నది. ఆమెను దస్తగిరి అనే ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గతకొంతకాలంగా వేధిస్తున్నాడని ఇజ్రాయెల్‌ను ఆశ్ర యించింది. దీంతో బాధితురాలి తరఫున ఇజ్రాయెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న దస్తగిరి లాయర్ ఇజ్రాయెల్‌పై కక్షపెంచుకున్నాడు. నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా? అంటూ దస్తగిరి ఈ రోజు ఉదయం అడ్వకేట్‌పై దాడిచేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదుచేసి నిందితుడిన అదుపులోకి తీసుకున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం చోటు చేసుకోవడంతో స్థానికులు భయంతో హడలెత్తిపోయారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆధార్ అడ్రస్ మారితే

అన్నింట్లోనూ మార్పు

డిజిలాకర్‌లో మార్పులపై కేంద్రం ఆలోచన

న్యూఢిల్లీ,మార్చి24(నినాదం న్యూస్): ఆధార్‌లో చిరునామాను మారిస్తే అన్ని పత్రాల్లోనూ ఆటోమేటిక్‌గా మారిపోయే వెసులుబాటును కేంద్రం అందుబా టులోకి తీసుకు వచ్చే ఆలో చనలో ఉంది. ఇందుకు అనుగుణంగా డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇది అందుబాటులోకి వస్తే ఒక్క ఆధార్‌లో మార్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. మారిన చిరునామాను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తే సరిపోతుంది. దీంతో పాన్‌కార్డు, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని పత్రాల్లోనూ చిరునామా దానంతట అదే మారేలా డిజిలాకర్‌ను సులభతరం చేసేందుకు యుఐడిఎఐ యత్నిస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల సహకారంతో దీన్ని సాకారం చేయనుంది. ఆధార్ కార్డులో చిరునామా మారితే డిజిలాకర్‌లో స్టోర్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లోనూ చిరునామా మారేలా ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతో చర్చలు ఆరంభించింది. ఆదాయ పన్ను శాఖ సహకారంతో పాన్ కార్డులోనూ ఇలాంటి మార్పులకు వీలు కల్పించటంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆధార్‌కార్డులో చిరునామా మారితే మిగతా పత్రాల్లో వివరాలను విడివిడిగా అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు- డ్రైవింగ్ లైసెన్స్‌లో చిరునామాను మార్చుకోవాలంటే కేంద్రీకృత పోర్టల్‌లో విడిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపి, రవాణా శాఖ కార్యాలయ అధికారులకు సమర్పించాల్సి వుంటుంది. అయితే ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఇటువంటి ఇబ్బందులు వుండవని యుఐడిఎఐ వెల్లడిస్తోంది. దీంతో అన్ని పత్రాల్లోనూ మార్చేందుకు వేర్వేరు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

మొదటి పేజీ తరువాయి...

మహిళలకు రక్షణ కల్పించలేని
ప్రభుత్వాలు ఎందుకు

కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు పడిపోవడానికి మీ చేతగాని పాలనే కారణమని ఆరోపించారు. ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు.

వడగళ్ల రైతులను ఆదుకోవాలి

వరి, మక్క పంటలు దెబ్బతినగా చేతికొచ్చిన మామిడి పంటలు దెబ్బ తిన్నాయి. అధికారుల ప్రాథమిక అంచనాల మేరకు 13 జిల్లాల్లో 11వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లుగా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు నిర్ధారణకు వచ్చారు. మరో రెండు మూడు రోజుల పాటు పంట నష్టం సర్వే పనులు కొనసాగించనున్నారు. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై గ్రామాల వారీగా సమగ్రంగా సర్వే చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఇప్పటికే ఆదేశించారు. రైతుకు నష్టం జరిగిన నివేదికలో సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఈ జిల్లాలో 519 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని మండలాల్లో పంట నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. నిజామాబాద్ జిల్లాలో బోధన్, రూరల్ నియోజకవర్గాల్లో వడగండ్లు, ఈదురుగాలులతో పంటలకు నష్టం జరిగింది. బలమైన గాలులకు ధాన్యం గింజలు నేలరాలాయి. నిన్నమొన్నటి వరకూ సాగునీటి కష్టాలను తట్టుకుని పంటలను కాపాడుకున్న రైతుల ఆశలపై ఆకాల వర్షం దెబ్బతీసింది. అకాల వర్షం ఊహించని రీతిలో దెబ్బ కొట్టింది. బోధన్, కోటగిరి, పోతంగల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో పంట నష్టం సంభవించింది. కామారెడ్డి జిల్లాలో 25 ఎకరాల్లో మక్క దెబ్బతిన్నట్లు గుర్తించారు. గాంధారి మండలం రాంలక్ష్మన్పల్లి, మాత్సంగెం, భిక్కనూరు మండలం అంతంపల్లి, రామేశ్వరపల్లి శివారు, సదాశివనగర్ మండలం, అడ్లూర్ ఎల్లారెడ్డి శివార్లలో మక్క పంట నెలకొరిగింది. దోమకొండ, భిక్కనూరు, కామారెడ్డి, సదాశివనగర్, గాంధారి మండలాల్లో కొద్ది పాటి వర్షం పడగా, రాజంపేటలో వడగండ్లు పడ్డాయి. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 350 ఎకరాల్లో పంటనష్టంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో 598 ఎకరాల్లో జరిగిన నష్టం వల్ల 279 మంది రైతులకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని దాదాపు 336 ఎకరాల్లో జరిగిన పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లాలో ఎక్కువ నష్టం వాటిల్లినట్లు- అధికారులు తెలిపారు. జిల్లాలో దాదాపు 135 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, 78 ఎకరాల్లో జొన్న, 28.2 ఎకరాల్లో మామిడి, 18 ఎకరాల మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో జరిగిన పంటనష్టం వివరాలపై అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు.

ఎలక్ట్రిక్ వాహనాలకు
భారీగా ప్రోత్సాహకాలు

రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హేవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.

యువత నిర్దిష్టమైన లక్ష్యంతో
ముందుకు సాగాలి

మాజీ ఛైర్మన్ వెంకటేశ్వర రెడ్డి అభిమాని అని,గత కొన్నేళ్లుగా క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, అమెరికా యూత్ క్రికెట్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కొలిపాక,మతీన్, రాఘవరెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.పోటీలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఎంపీ వద్దిరాజు,ఆయన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్ తదితరులకు ఒగ్గు డోలు కళాకారులు ఘన స్వాగతం పలికారు.టీటీడీసీఏ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి ఎంపీ రవిచంద్ర, సుధీర్ కుమార్ తదితర ప్రముఖులకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించారు.ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా అండర్ -17 క్రికెటర్లతో ఎంపీ రవిచంద్ర కరచాలనం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ టోర్నమెంట్ సందర్భంగా భారత్, అమెరికా దేశాల జాతీయ గీతాలను ఆలపించారు.

అసెంబ్లీ సమావేశాల్లో
బీఆర్ఎస్ నిరసన

హైదరాబాద్ నినాదం న్యూస్: రెండు లక్షల రూపాయల రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, భారత రాష్ట్ర సమితి శాసనసభ సభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో నల్లబ్యాడ్జీలతో అసెంబ్లీ సమావేశాలకు హాజరై నిరసన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేయకుండా మాట తప్పిందని సభలో నినాదాలు చేశారు."రుణమాఫీ బూటకం, కాంగ్రెస్ నాటకం!" "రెండు లక్షల రుణమాఫీ అరకొర, కాంగ్రెస్ కొరకొర!" "రెండు లక్షల రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్ డౌన్ డౌన్!" అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్దపెట్టున నినదించారు.ఇచ్చిన మాట ప్రకారం రైతులకు న్యాయం చేయాలని, రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ఆశా వర్కర్ల గౌరవాన్ని పెంచింది కేసిఆర్

-అరెస్టులు చేసి అగౌరవ పరుస్తున్నది రేవంత్ ప్రభుత్వం

-రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్ల అరెస్టులను బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.

-అరెస్టు చేసిన వారిని తక్షణం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

-మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్ నినాదం న్యూస్: అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని అడగడమే ఆశాలు చేసిన నేరమా?వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గమని, హక్కుల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆశా సోదరీమణుల పట్ల ఎందుకింత నిర్బందం, ఎందుకింత నిరంకుశత్వం?ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆశా సేవలను గుర్తించిన కేసీఆర్ మూడు సార్లు వారి పారితోషికాలను పెంచారని, తెలంగాణ ఏర్పాటుకు ముందు రూ.1500 మాత్రమే ఉన్న వేతనాన్ని, రూ.9750 చేసి వారి గౌరవాన్ని మరింత పెంచారని హరీష్ రావు తెలిపారు. విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు గానూ మొబైల్ ఫోన్లు ఉచితంగా అందించి, ఆ బిల్లులను సైతం ప్రభుత్వమే చెల్లించే ఏర్పాటు నాడు కెసిఆర్ ప్రభుత్వం చేసిందన్నారు. ఆశాల గౌరవాన్ని పెంచింది కేసిఆర్ గారు అయితే, నేడు అరెస్టులు చేసి అగౌరవ పరుస్తున్నది రేవంత్ ప్రభుత్వమని హరీష్ రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆశాల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నదని, హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారన్నారు. కాంగ్రెస్ చేసిన నయ వంచన పై ఎక్కడికక్కడ ప్రజలు నిలదీస్తున్నారన్నారు.నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్బందాన్ని ప్రయోగిస్తూ, తప్పించుకుంటున్నదని, గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నదని, ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిందని,రెండు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టిందని, ఇంకా ఎన్నాళ్లూ హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ.. అంటూ ఆయన ప్రశ్నించారు .అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం, ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తున్నామని, ఇచ్చిన హామీ నెరవేర్చేదాకా ఆశా వర్కర్ల పోరాటానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు.

ఎస్ఎల్‌బిసిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్ నినాదం న్యూస్: ఎస్ ఎల్ బి సి ప్రమాదం, సహాయక చర్యల పురోగతిపై అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులను ఆదేశించిన సీఎం సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటిని నియమించాలని సీఎస్ ను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని సీఎస్ కు సీఎం ఆదేశం ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల పురోగతిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించేందుకు కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఎక్స్పర్ట్ కమిటీ సూచనలు తీసుకుంటూ రెస్క్యూ ఆపరేషన్ లో ముందుకు వెళ్లాలని, సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,లతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం

-ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం

-రైలులోంచి కిందికి దూకిన యువతి తీవ్ర గాయాలు

హైదరాబాద్ నినాదం న్యూస్: సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్పరిధిలో దారుణం చోటు చేసుకుంది. సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ కు వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో యువతిపై జరిగిన అత్యాచారయత్న ఘటన కలకలం రేపుతుంది. రైలు బోగిలో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ యువకుడు అత్యాచారానికి ప్రయత్నించడంతో అతని నుంచి తప్పించుకునే క్రమంలో రైలు నుంచి దూకిన యువతికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో గాంధీ ఆసుపత్రి నుంచి చికిత్స అందిస్తున్నారు. ఇక, ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు విచారణ చేస్తున్నారు.కాగా, హస్టల్ లో ఉంటూ ప్రైవేట్ గా పని చేస్తున్న ఓయువతి(23) అనంతపురం జిల్లా ఉరవకొండకు చెందినది. ఈనెల 22వ తేదీ సాయంత్రం మేడ్చల్ రైల్వేస్టేషన్ కు వెళ్లి అక్కడినుంచి ఎంఎంటీఎస్ ట్రైన్లో ఎక్కి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌చేరుకుంది. ఆమె సెల్ ఫోన్ రిఫేరింగ్ చేయించుకుని తిరిగిసికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కు వచ్చి ఎంఎంటీఎస్ లో మేడ్చల్ కు ఉమెన్స్ కోచ్ లో బయలుదేరింది. అప్పటికే ఆ బోగీలలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు మహిళాలు అల్వాల్ స్టేషన్లో దిగిపోయారు. తర్వాత ఆ కోచ్ లో ఆమె ఒక్కతే ఒంటరిగా ఉండగా ఓ యువకుడు (25) బోగీలోని ఆమె దగ్గరకు వచ్చినువ్వు కావాలంటూ దగ్గరకు వచ్చి గట్టిగా పట్టుకొని అత్యాచారయత్నానికి ట్రై చేశాడు. ఇక, అతడి నుంచి తప్పంచుకునే ప్రయత్నంలో ఆమె కదులుతున్న రైలు నుంచి బయటకు దూకేసింది. కోంపల్లి సమీపంలోని రైలు బ్రిడ్జి వద్దకిందపడి గాయపడి ఉన్న ఆమెను గుర్తించిన స్తానికులు 108కుసమాచారం అందించడంతో.. అక్కడికి చేరుకున్న సిబ్బందిముందుగా ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం గాంధీఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స అనంతరంయువతిని డిశ్చార్జ్ చేసిన వైద్యులు.. బాధితురాలి దగ్గర నుంచిపోలీసులు స్టేట్మెంట్ రికార్డు చేశారు. దాని ఆధారంగా కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

హబ్సిగూడ సిగ్నల్ వద్ద డీసీఎం బీభత్సం
నలుగురికి గాయాలు

హైదరాబాద్, హబ్సిగూడ: హబ్సిగూడ సిగ్నల్ వద్ద సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బ్రేక్ ఫెయిల్ అయిన డీసీఎం వాహనం సిగ్నల్ వద్ద ఆగి ఉన్న మూడు బైకులపై వేగంగా దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్‌తో పాటు బైకులపై ఉన్న నలుగురికి గాయాలు అయ్యాయి. బైక్‌పై ఉన్న ఒక మహిళకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఘటన జరిగిన సమయంలో ఒక వ్యక్తి తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అయితే, అతని బైక్ పూర్తిగా ధ్వంసమైంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తులకు స్పందించిన కేంద్ర మంత్రులు

భారత నిర్వచన ఆయోగ
Election Commission of India

No. ECI/PN/198/2025

PRESS NOTE

Sub:- Biennial election to the Telangana Legislative Authorities' Constituency-reg.

The term of office of 01 member of the Telangana Le Local Authorities' Constituency is expiring due to retiremen below:-

TELANGANA

Name of Local Authorities Constituency	No. of seat	Name of memb
Hyderabad Local Authorities'	01	M.S. Prabhaka

హైదరాబాద్ నినాదం న్యూస్: రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి విజ్ఞప్తి మేరకు తిరుపతి కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు ని ప్రతి రోజు నడిపే ప్రతిపాదన ను పరిశించాల్సిందిగా రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్.. సంబంధిత డైరెక్టరేట్ ను ఆదేశించారు. తెలంగాణ లో 7 కొత్త నవోదయ విద్యాలయాలు ప్రారంభించే ప్రతిపాదనలు ఉన్న విషయాన్ని పేర్కొంటూ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి విజ్ఞాపన మేరకు హన్మకొండ జిల్లా వంగర లో నవోదయ విద్యాలయం ప్రారంభించే ప్రతిపాదనను పరిశీలిస్తామని తెలిపిన కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌధురి గారు.లితెలంగాణ లో 7 కొత్త నవోదయ విద్యాలయాలు ప్రారంభించే ప్రతిపాదనలు ఉన్న విషయాన్ని పేర్కొంటూ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి విజ్ఞాపన మేరకు హన్మకొండ జిల్లా వంగర లో నవోదయ విద్యాలయం ప్రారంభించే ప్రతిపాదనను పరిశీలిస్తామని తెలిపిన కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌధురి.

క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం

-క్షయ వ్యాధి నివారణ పై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నాం..

-చికిత్స, పౌష్టికాహారం అందించి రోగులను ఆరోగ్యవంతులుగా చేస్తున్నాం.

-జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా. జె.ఉషారాణి



విజయవాడ,మార్చి24(నినాదం న్యూస్):క్షయ వ్యాధి రోగులను గుర్తించి చికిత్సతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాధిని నివారించడం ద్వారా క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె.ఉషారాణి తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె. ఉషారాణి, డియం అండ్ హెచ్‌వో డా.యం. సుహాసిని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎ.వెంకటేశ్వరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. జె. ఉషారాణి మట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 10 చికిత్స కేంద్రాల ద్వారా 70 వేల 947 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గత ఏడాది 6,404 క్షయవ్యాధిగ్రస్తులకు, ఈఏడాది ఇప్పటివరకు 1,324 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. నిక్షయ్ పోషన్ యోజన పథకం ద్వారా వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల రూ.500లతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. రోగులకు అందించే 500 రూపాయలను మొత్తాన్ని ఈ నెల నుండి ప్రభుత్వం 1000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. క్షయ వ్యాధి సోకిన వారితో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో 48 నిక్షయ్ మిత్రలను ఏర్పాటు చేసి 2,411 మంది రోగులకు ప్రతి నెల పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గత ఏడాది జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులు లేని గ్రామాలుగా నందిగామ మండలం తొర్రగుడిపాడు, వత్సవాయి మండలం ఇందుగపల్లి, జి కొండూరు మండలం చిన నందిగామ, చంద్రలపాడు మండలం ఏటూరు గ్రామాలను గుర్తించడం జరిగిందని ఈ ఏడాది ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు, నందిగామ మండలం పల్లగిరి గ్రామ పంచాయతీలు ఎంపిక అయ్యయాని ఆయా గ్రామాలకు జిల్లా కలెక్టర్ ద్వారా టిబి ముక్తి పంచాయతీ ప్రసంశా పత్రాలను అందజేస్తున్నట్లు డా. ఉషారాణి తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. యం. సుహాసిని మట్లాడుతూ వైద్య అధికారులు, సిబ్బంది జిల్లాలో ప్రతి గ్రామంలో పర్యటించి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడేవారు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి టిబి లక్షణాలను ఉన్నవారికి పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలలో నిర్వహించే వైద్య పరీక్షలలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తే సంబంధిత రోగుల సమాచారాన్ని తప్పనిసరిగా జిల్లా క్షయ నివారణ అధికారిని దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. క్షయ సమూలంగా నివారించేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. క్షయ వ్యాధి రోగులకు సరైన పౌష్టికాహారం లభించక వ్యాధి నుండి ఉపసమనం పొందలేకపోతున్నారన్నారు. దాతలు ముందుకు వచ్చి రోగులకు ఆరు నెలలపాటు పౌష్టికాహారాన్ని అందించగలిగితే ప్రభుత్వం అందించే మందుల ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, డా. రమేష్ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు క్షయ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రదర్శించిన కళా రూపాలు, రంగవల్లులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అవగాహన ర్యాలీలో జిల్లా మలేరియా అధికారి డా. మోతిబాబు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శరత్, ప్రభుత్వ ఆసుపత్రి పల్మనాలజీ డిపార్టిమెంట్ హెచ్‌వోడి డా. సుధీనా, డా. శిరీష, డిప్యూటీ ఆర్‌యంవో డా.శోభారాణి, క్షయ వ్యాధి నివారణ అధికారులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, పాత ప్రభుత్వ ఆసుపత్రి